శ్రీనివాస కల్యాణం హరికథ

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 16 : జెండా బాలాజీ జెండా వేడుకల్లో భాగంగా సోమవారం శ్రీనివాస కల్యాణం హరికథాగానం చేయించారు. చిరంజీవాచార్యులు హరికథాగానం చేయగా.. ఆలయ ఈవో వేణు ఆయనను సన్మానించారు. 4న ఆరంభమైన జెండా జాతర ఉత్సవాలు ఈనెల 18న జెండా ఉత్సవ విగ్రహాల ఊరేగింపుతో ముగుస్తాయని తెపారు.

రోడ్డుప్రమాదంలో భర్త మృతి

- భార్యకు గాయాలు

రుద్రూర్, సెప్టెంబర్ 16 : వర్ని మండలం మల్లారం గండిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మెండోరా మండలం దూద్‌గాం గ్రామానికి చెందిన ఆగుల మురళి తన భార్య స్వప్నతో కలిసి కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మురళి అక్కడికక్కడే మృతిచెందగా అతడి భార్యకు తీవ్రగాయాలయ్యాయి. ఆమెను చికిత్స కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి సోదరుడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే

వినాయక్‌నగర్, సెప్టెంబర్ 16 : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రజాకార్ల రాక్షస పాలనకు చరమగీతం పలికేందుకు నిజాంకు ఎదురుతిరిగిన చరిత్ర చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, షేక్ బందాగి తదితర వీరులకు ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అంటూ తెలంగాణ అమరుల ఆత్మలు గోషించేలాగా కాకుండా తెలంగాణ అమరుల ఆత్మలు శాంతించేలా సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రామాగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్, సెప్టెంబర్ 16 : రూరల్ మండలంలోని కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ లావణ్య మామ, మాజీ సర్పంచ్ బొడిగె రామాగౌడ్ ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ సోమవారం పరామర్శించి, రామాగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, నాయకులు బొల్లెంక గోపాల్‌రెడ్డి, బానోత్ ప్రేమ్‌దాస్‌నాయక్, రాంగోపాల్‌రెడ్డి, గోపాల్‌నాయక్, సాయిలు, ప్రభాకర్, మొగులయ్య ఉన్నారు.

ఉపాధి పనులపై ప్రజావేదిక

ముప్కాల్, సెప్టెంబర్ 16: మూడో విడుత ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజా వేదికను సోమవారం మండల కేంద్రంలో డీఆర్‌డీవో సాయగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో మండలంలో 2023 ఏప్రిల్ నుంచి మార్చి 2024 వరకు చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం ఈనెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తనిఖీలు చేపట్టిందని అన్నారు. ఆడిట్ వివరాలను డీఆర్‌డీవో సాయగౌడ్ సమక్షంలో మండల ప్రజలకు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ ముజాఫరుద్దీన్, ఎంపీడీవో మహ్మద్ గౌస్, ఏవీవో నారాయణ, ఏపీఎం శకుంతల, ఏఆర్సీ సుశీల, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

టీ షర్టుల ఆవిష్కరణ

టీ షర్టులను ఆవిష్కరిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్16: గణేశ్ నిమజ్జనోత్సవాల్లో భాగంగా విధులు నిర్వహించనున్న ట్రాన్స్‌కో ఉద్యోగులు ధరించేందుకు టీజీ ఎన్‌పీడీసీఎల్ చిహ్నం ఉనన టీషర్టును ఏడీఈ శ్రీధర్ సోమవారం ఆవిష్కరించారు. విద్యుత్ సిబ్బందిని సులభంగా గుర్తు పట్టేందుకు వీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా కార్యదర్శిగా గంగాధర్

ఏర్గట్ల, సెప్టెంబర్ 16: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సాధుల గంగాధర్ పీఆర్టీయూ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యాడని ఆసంఘం మండల అధ్యక్షుడు కృష్ణాప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్‌లో జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు.

ఉత్సాహంగా గణేశ్ నిమజ్జనం

జిల్లాకేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని మండపాల వద్ద పూజలు, అన్నదానాలు

చిక్కడ్‌పల్లి చెరువులో గణేశ్ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న యువకులు

వేల్పూర్ మండలకేంద్రంలో గణేశ్ శోభాయాత్ర

కమ్మర్‌పల్లిలో నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్తున్న గణనాథుడు

ధర్పల్లి/ జక్రాన్‌పల్లి, సెప్టెంబర్ 16 : జిల్లావ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆదివారం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయగా.. మరికొన్ని గ్రామాల్లో మంగళవారం నిర్వహించనున్నారు. పలు మండపాల నిర్వాహకులు సోమవారం ప్రత్యేకపూజలు, అన్నదానాలు నిర్వహించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని వినాయక మండపం వద్ద మాజీ ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డితో పాటు మహిళలు కుంకుమార్చన, చేశారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలోని అరుంధతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదానం చేశారు.

పలు గ్రామాల్లో నిమజ్జనం

మోర్తాడ్/వేల్పూర్/రెంజల్/మాక్లూర్/ రుద్రూర్/ ఇందల్వాయి, సెప్టెంబర్16: మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల్లో గణేశ్ నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో గురడికాపురెడ్డి వినాయకుని వద్ద లడ్డూ వేలం నిర్వహించగా రూ.32,525లకు అదే గ్రామానికి చెందిన కుంటశివారెడ్డి దక్కించుకున్నాడు. అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేల్పూర్‌తోపాటు మండలంలో వినాయక నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. రెంజల్ మండలంలో సోమవారం సాయంత్రం శోభాయాత్ర ప్రారంభించగా కందకుర్తి గోదావరిలో మంగళవారం తెల్లవారు జామున విగ్రహాల నిమజ్జనం చేశారు. మాక్లూర్ మండలంలోని మాదాపూర్, మాక్లూర్, మానిక్‌బండార్ గ్రామాల్లో సోమవారం వినాయక నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. రుద్రూర్ మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం నిర్వహించారు. రుద్రూర్, చిక్కడ్‌పల్లి, రాణంపల్లి, సులేమాన్‌నగర్‌లో వినాయక శోభాయాత్రలు నిర్వహించి, చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఇందల్వాయి మండలకేంద్రంతోపాటు నల్లవెల్లి, సిర్నాపల్లి తదితర గ్రామాల్లో నిమజ్జనం చేశారు.

మాదాపూర్‌లో వినాయకులను నిమజ్జనానికి తరలిస్తున్న యువత

రేపు మట్టి వినాయక విగ్రహ నిమజ్జనం

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 16 : నగరంలోని పోచమ్మగల్లీలో రవితేజ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన 63 అడుగుల మట్టి వినాయక విగ్రహ నిమజ్జనాన్ని ఈనెల 18న నిర్వహించనున్నట్లు సొసైటీ ప్రతినిధి నీలగిరి రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు విగ్రహాన్ని ప్రతిష్ఠించిన ప్రాంతంలోనే 516 బిందెల గంగాజలంతో జిమజ్జనం చేస్తామని తెలిపారు.

'విముక్తిపోరు'లో ఇందూరు ఆర్యసమాజం

- నిజాంపాలనకు వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొన్న 700 మంది వీరులు

జిల్లాకేంద్రంలోని ఖిల్లా జైలు

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 16 : 1947 ఆగస్ట్ 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానాన్ని అఖండ భారత్‌లో విలీనం కాకుండా నిజాం ప్రభువు మొండికేశాడు. నిజాం రాజ్యంలోని జిల్లాలకు స్వాతంత్ర్యం రాకపోవడంతో ఉద్యమాలు ఉవ్వెతున సాగాయి. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ.. భారత్‌లో విలీనమై నిజాంపాలన నుంచి విముక్తి కలిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం..

నిజాం పరిపాలన నుంచి విముక్తి కోసం జరిగిన ఉద్యమంలో ఇందూరు ఆర్యసమాజం ప్రధాన పాత్ర పోషించింది. ఆర్యసమాజం ఆధ్వర్యంలో ఇందూరుకు చెందిన సుమారు 700 మంది వీరులు పోరాడారు. ఎంతోమంది ఆర్య సామాజికులు జైల్లో శిక్షలు అనుభవించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కూడా జైల్లో ఉన్నవారిలో మునిపల్లి గంగారాం, శెట్టి, రమేశ్‌చందర్, మాణిక్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అదే సమయంలో నిజాం పోలీసులు ఆర్యసమాజ మందిరంపై దాడి చేసి విధ్వంసం సృష్టించారు. 1934లో ఇందూరు ఆర్యసమాజం స్థాపనలో రాధాకృష్ణ మోదాని చురుకైన పాత్ర పోషించారు. రజాకారుల అగడాలపై పోరాటం చేసిన హన్మయ్య వస్తాద్ వద్ద అనేక మంది ఆర్యసమాజం కార్యకర్తలు కర్రసాము, కత్తిసాము, కుస్తీలో శిక్షణ పొందారు.

విముక్తిపోరులో

నిజాంపాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం నిజాం నవాబుపై ప్రాణాలకు తెగించి జరిపిన పోరాటంలో ఇందూరుకు చెందిన 700 మందికిపైగా వీరులు ప్రాణత్యాగం చేశారు. నిజాంకు వ్యతిరేకంగా రాసిన సాహిత్యం ప్రధాన పాత్ర పోషించింది. దీంతో నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన వారిని, వివిధ ప్రాంతాలకు చెందిన కవులను శిక్షించేందుకు నిజామాబాద్‌లోని ఖిల్లా జైలులో బంధించారు. ఇందులో దాశరథి కృష్ణమాచార్యులు, వట్టికోట ఆళ్వారు తదితరులు ఉన్నారు. ప్రముఖ కవి దాశరథి కృష్ణమాచార్యులు జైలు గోడలపై పండ్లు తోముకునే బొగ్గుతో నిజాంపాలనకు వ్యతిరేకంగా సాహిత్యాన్ని రాశారు. అనేక ఆర్యసమాజం కార్యకర్తలు నిజాంకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించారు. త్రయంబక్‌రావు పాఠక్, మాణిక్‌రెడ్డి బెలాల్, నర్సింహారెడ్డి నల్లా, మామిడి నర్సారెడ్డి, గంగారాం మిఠాయి, లోక గోపాల్‌రెడ్డి తదితరులు ఇందూరు వీరులుగా ఖ్యాతిపొందారు.

ఎందరో త్యాగధనుల ఫలం..

నిజాంపాలనకు పూర్వం నిజామాబాద్‌కు ఇందూరు అని పేరుండేది. నిజాం మెప్పు పొందేందుకు కొందరు జమిందారులు ఇందూరును 'నిజాంఆబాద్'గా మార్చారు. ఇందూరులోని ఆర్యసమాజానికి ఘన చరిత్ర ఉన్నది. ఎందరో త్యాగధనుల ఫలం నేటి మన తెలంగాణ.

- సనత్‌కుమార్ శర్మ, రచయిత, కవి

హ్యుందాయ్ 'న్యూ బోల్డ్ అల్కజార్' కారు ఆవిష్కరణ

కారును ఆవిష్కరిస్తున్న షోరూం ఎండీ నల్ల దినేశ్‌రెడ్డి, సిబ్బంది

కంఠేశ్వర్, ఖలీల్‌వాడి 16 : జిల్లాకేంద్రంలోని ప్రకాశ్ హ్యుందాయ్ షోరూంలో 'న్యూ బోల్డ్ అల్కజార్' కారును షోరూం ఎండీ నల్ల దినేశ్‌రెడ్డి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్టమర్ల మన్ననలు పొందిన అల్కజార్ కారుకు అత్యాధునిక టెక్నాలజీ పొందుపరుస్తూ హ్యుందాయ్ సరికొత్త కారును తీసుకువచ్చారని, ఇది 8వ మోడల్ అని తెలిపారు. ప్రారంభ ధర రూ.14.99 లక్షలు (పెట్రోల్ వేరియంట్), రూ. 15.99 లక్షలు (డీజిల్ వేరియంట్) అని, ఏడు రంగుల్లో కారు అందుబాటులో ఉందని.. కారు ప్రత్యేకతలను వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ వినోద్, నితిన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

పసుపువాగు వద్ద ఏర్పాటు చేసిన లైట్లు, బారికేడ్లు

బోధన్, సెప్టెంబర్ 16: బోధన్ పట్టణంలో మంగళవారం నిర్వహించనున్న గణేశ్ నిమజ్జనానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. బోధన్‌లో శోభాయాత్ర అనంతరం పెద్ద విగ్రహాలను పట్టణానికి సమీపంలో రుద్రూర్ రోడ్డులో పసుపువాగులో నిమజ్జనం చేస్తారు. చిన్న విగ్రహాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లోని పెద్ద బావిలో నిమజ్జనం చేస్తారు. ఈ రెండు ప్రాంతాల్లో ఫ్లడ్‌లైట్లను ఏర్పాటుచేశారు. మంగళవారం సాయంత్రం 4.21 గంటలకు సార్వజనిక్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శోభాయత్ర ప్రారంభమవుతుంది. శోభాయాత్రను పోలీసులు డ్రోన్లతో పర్యవేక్షించనున్నారు. శోభాయాత్ర శాంతియుతంగా కొనసాగేలా పట్టణ ప్రజలు సహకరించాలని సార్వజనిక్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కె.శ్రీకాంత్‌గౌడ్ ఒక ప్రకటనలో కోరారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విరాళం అందజేస్తున్న చైర్మన్ తోట దశరథ్

నవీపేట,సెప్టెంబర్ 16: మండలంలోని నాళేశ్వర్‌లో పురాతన రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రహరీ నిర్మాణానికి గ్రామానికి చెందిన తోట దశరథ్ రూ. 2.11 లక్షల 116 విరాళాన్ని సోమవారం అందజేశారు. దాతను మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్, నాయకుడు పోతన్న అభినందించారు.

యంచ గోదావరి బ్రిడ్జి వద్ద ఏర్పాట్లు పూర్తి

యంచ బ్రిడ్జిపై ఏర్పాట్లను పరిశీస్తున్న అడిషనల్ కలెక్టర్

నవీపేట, సెప్టెంబర్ 16: గణేశ్ నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా మండలంలోని యంచ గోదావరి బ్రిడ్జిపై ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి గణేశ్ విగ్రహాలు మంగళవారం యంచ గోదావరి నదిలో నిమజ్జనం చేసేందుకు తరలి రానున్న నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మెడికల్ క్యాంపును సైతం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎనిమిది ఫీట్ల కన్నా ఎత్తు ఉన్న విగ్రహాలను ఉమ్మెడ గోదావరి నదికి తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట డీఎల్‌పీవో శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో నాగనాథ్, ఎంపీవో రామకృష్ణ, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ దేవీ సింగ్, ఆర్ఐ నరేశ్, ట్రాన్స్‌కో ఏఈ ప్రవీణ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఏఈ రఘువీర్, ఎస్సై వినయ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్16: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళా శక్తి క్యాంటీన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, మున్సిపల్ కమిషనర్ రాజు సోమవారం ప్రారంభించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాల్లోనే మొదటి సారిగా ఆర్మూర్‌లో క్యాంటీన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో మరిన్ని క్యాంటీన్లు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ

మోర్తాడ్, సెప్టెంబర్ 16: నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో జూనియర్ విభాగంలో జిల్లా జట్టులో మోర్తాడ్‌కు చెందిన విద్యార్థిని కొమిరె శ్రావ్యత పాల్గొని ప్రతిభ చూపింది. ఈ పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు మొదటిస్థానంలో నిలిచింది. మోర్తాడ్ గ్రామస్తులు బాలికను అభినందించారు.

తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గం

కంఠేశ్వర్, సెప్టెంబర్ 16 : తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం – నిజామాబాద్ జిల్లా కార్యవర్గాన్ని నగరంలోని టీఎస్జీవో భవన్‌లో సోమవారం ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా అష్రఫ్ అలీ, అధ్యక్షుడిగా కె.రాజు, జిల్లా ప్రధానకార్యదర్శిగా భూపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి.విజయ్, కోశాధికారిగా సీహెచ్.ప్రసాద్, మహిళా అధ్యక్షురాలిగా గంగామణి, కార్యదర్శులుగా స్వప్న, కె.హేమలత, మహిళా ఉపాధ్యక్షులుగా ఎం.సుజాత, స్వర్ణకుమారి, ముఖ్య సలహాదారుడిగా కె.ప్రకాశ్, ప్రచారకార్యదర్శిగా రాజశేఖర్, సాంస్కృతిక కార్యదర్శులుగా వై.బాబు, లింబాద్రి, జిల్లా ఉపాధ్యక్షులుగా ఆర్.నగేశ్, అంజయ్య, రవిమోహన్, జలంధర్, అసోసియేషన్ అధ్యక్షుడిగా జాన్ సత్యపాల్, నగేశ్‌గౌడ్, విద్యాసాగర్, మోహన్, సుప్రజ, గంగాధర్, దశరథ్, ఈశ్వరి, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు, ఆర్మూర్ అడ్వైజరీ డివిజన్ అధ్యక్షుడిగా బాలరాజు, బోధన్ డివిజన్ అధ్యక్షుడిగా యూసుఫ్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ సంయుక్త కార్యదర్శిగా బోనగిరి శ్యామ్

కంఠేశ్వర్, సెప్టెంబర్ 15 : తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంయుక్త కార్యదర్శిగా నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ప్రధానకార్యదర్శి బోనగిరి శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మానస గణేశ్ సోమవారం ఒక ప్రకనలో తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, ఎన్నికలను ఆదివారం నిర్వహించారని, బోనగిరి శ్యామ్‌ను సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆయనను వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు రంజిత్ కిశోర్, కిషన్, రాజ్‌కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్ చోరీ

దొంగలు ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న అధికారులు

బోధన్ రూరల్, సెప్టెంబర్ 16: బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తండా శివారులోని వ్యవసాయ క్షేత్రం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌లో నుంచి ఆయిల్, కాపర్ కాయల్‌ను ఆదివారం రాత్రి దొంగలు చోరీ చేసినట్లు ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. సోమవారం గణేశ్ నిమజ్జనం ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేదని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు.

సంక్షిప్తంగా..

- **19న పోలీసు వాహనాల స్పేర్ పార్ట్స్‌కు వేలం** - వినాయక్‌నగర్, సెప్టెంబర్ 16 : నిజామాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో వాహనాల స్పేర్ పార్ట్స్‌కు వేలం నిర్వహించనున్నట్లు సీపీ కల్మేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు వాహనాలకు సంబంధించి (వాడిన) బ్యాటరీలు, టైర్లు, ట్యూబులు, ఇంజిన్ ఆయిల్ తదితర పార్ట్స్‌కు వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఉదయం 10.30 గంటలకు హెడ్‌క్వార్టర్స్‌లోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ వద్దకు రావాలని సూచించారు.
- **నేడు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం** - కోటగిరి/బోధన్ రూరల్, సెప్టెంబర్ 16 : కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ గంగాధర్, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. మండల ప్రత్యేకాధికారి అలీమ్‌అహ్మద్ జాతీయ పతాకావిష్కరణ చేస్తారని తెలిపారు.

బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో బాలగంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

- **అన్నదానం**- భీమ్‌గల్, సెప్టెంబర్ 16: పట్టణంలోని బొదిరిగల్లీలో మున్నూరుకాపు యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణేశ్ మండపం ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం చేశారు. మహ్మద్ ఇక్రమ్ తన వంతుగా రూ.5 వేలను ఇచ్చి మత సామరస్యాన్ని చాటాడు. 5వ వార్డు కౌన్సిలర్ బొదిరి నర్సయ్య, యూత్ సభ్యులు పాల్గొన్నారు.
- **బాధిత కుటుంబానికి పరామర్శ**- ఎడపల్లి, సెప్టెంబర్ 16: మండలంలోని కుర్నాపల్లి మాజీ సర్పంచ్ సావిత్రి భర్త రవీందర్ గౌడ్ కాలు గత నెలలో కాలు విరగడంతో ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. రవీందర్‌గౌడ్‌ను మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ సోమవారం పరామర్శించారు.
- **ప్రత్యేకపూజలు**- ఆర్మూర్‌టౌన్,సెప్టెంబర్16: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఉన్న నాగలింగేశ్వర శివాలయంలో సోమవారం అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి పూజలు నిర్వహించారు. ఆలయంలో అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.
- **శాంతియుతంగా నిమజ్జనం నిర్వహించుకోవాలి**- ఆర్మూర్‌టౌన్/బాల్కొండ, సెప్టెంబర్16: వినాయక నిమజ్జనోత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మండపాల నిర్వాహకులు, ప్రజలు సహకరించాలని కోరారు.
- **ఆర్థిక సాయం** - బాల్కొండ, సెప్టెంబర్ 16: మండల కేంద్రానికి చెందిన జంగడి దీక్షిత (5) అనే చిన్నారికి గుండెలో రంధ్రం పడగా చికిత్స అందిస్తున్నారు. కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ సోమవారం ఆమె వైద్య ఖర్చుల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం పంపించారు.
- **నివాళి**– మోర్తాడ్, సెప్టెంబర్ 16: మోర్తాడ్‌లో మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయశాస్త్ర కోవిధుడు, హైకోర్టు న్యాయవాది బొజ్జతారకం వర్ధంతిని నిర్వహించారు. దళిత సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లూరి రాజారాం, బాబూరావు, కాశీరాం, గంగాధర్, రవి పాల్గొన్నారు.
- **సోయా పంటల పరిశీలన**- రెంజల్, సెప్టెంబర్ 16: కందకుర్తి శివారులో సోయా పంటలను ప్రైవేట్ కంపెనీ శాస్త్రవేత్తలు సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 22 రకాల సోయా కంపెనీల విత్తనాలు విత్తడం, పంట దిగుబడి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.
- **గణేశ్ మండపాల వద్ద లడ్డూవేలం** - బోధన్ రూరల్, సెప్టెంబర్ 16: రాజీవ్‌నగర్ తండాలోని యువబ్రిండ్స్ గణేశ్ మండలి వద్ద సోమవారం సాయంత్రం లడ్డూ వేలం నిర్వహించారు. రూ.38 వేలకు గ్రామానికి చెందిన తారాచంద్ దక్కించుకున్నాడు.

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని పద్మశాలీ వీధిలో మురికికాలువను శుభ్రం చేయక ఏడాది గడిచిందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్వచ్ఛదనం కార్యక్రమాన్ని ఆర్భాటంగా నిర్వహించినా ఈ మురికికాలువను ఎవరూ పట్టించుకోలేదు. ఈ మురికికాలువ పిచ్చిమొక్కలతో నిండిపోయింది. దుర్గంధం వ్యాపిస్తోందని, దోమల బెడద ఎక్కువైందని, ఇప్పటికైనా శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు. – మోర్తాడ్, సెప్టెంబర్ 16

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★అనఘా షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (M/F), అర్హత (డిగ్రీ) సాలరీ 15,000/- Month మరియు అనుభవం గల ఎల్క్ట్రిషన్ (డిప్లామా ఎల్క్ట్రిషన్) సాలరీ 15,000/- Month కావలెను. ఆసక్తిగలవారు వెంటనే ఐడి ప్రూఫ్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్‌తో నేరుగా సంప్రదించగలరు.
NTZ-340395

CHANGE OF N